# వైభవలక్ష్మీ పూజావిధానం

శుభకరమైన వైభవ లక్ష్మీ పూజావిధానము

(ప్రతి శుక్రవారం చేయదగిన వైభవలక్ష్మీ వ్రతం, కథ)

ప్రతిశుక్రవారం ఆచరించదగినది

వైభవలక్ష్మీ భక్తులకు విశేషమైన గమనిక

వైభవలక్ష్మీ పూజావిధానం గల ప్రతిపుస్తకమును ఎనిమిదిమంది ముత్తైదువలకు దానం చేసిన యెడల పుత్ర పౌత్ర సంపదభివృద్ధి కలుగును.

ప్రవేశిక

శ్రీమన్నారాయణుడు జగన్నాథుడు. జగన్నాథుని శ్రీదేవి శ్రీమహాలక్ష్మీ. మహాలక్ష్మీ కటాక్షవీక్షణాలు సర్వమానవకోటికి శ్రీరామరక్ష. ఆమె జగన్మాత. ప్రకృతి స్వరూపిణి.వేదాలలో అతిప్రాచీనమైనది ఋగ్వేదం. ఋగ్వేదకాలనిర్ణయం సంక్లిష్ట సమస్య. ఏది ఏమైనా కొన్ని వేల సంవత్సరాలకు పూర్వమే ఋగ్వేదం వెలుగులోకి వచ్చింది. ఋగ్వేదకాలానికి పూర్వకాలంనుండి శ్రీమహాలక్ష్మిని అనేకులు పూజిస్తూ ధనకనకధాన్యవస్తువాహనాదులను పొంది సుఖప్రదమైన జీవితాన్ని గడుపుతూ వచ్చారని చెప్పడానికి తగిన ఆధారాలు అనేకం ఉన్నాయి.

ఈ పూజ ఒకప్రాంతానికి పరిమితం కాదు. ఎవరైనా చేయదగిన అత్యద్భుత పూజ, సర్వులకూ ఆమోదయోగ్యమైనది. ఆచరింపదగినది. ఈ పూజను చేయడంలో స్త్రీ పురుష భేదం లేదు. వయఃపరిమితి లేదు. ఈ పూజ సార్వకాలికం. సార్వజనీనం. పురుషునికంటే స్త్రీ కరుణామయి. జగన్నాటకసూత్రధారియైన శ్రీమన్నారాయణుని మెప్పించి కరుణాకటాక్షాలను పొందడం అంత సులభసాధ్యం కాదు. కాని ఆ మహాత్ముని హృదయోల్లాసినీ, జగన్మాతా, కరుణామయీ అయిన శ్రీలక్ష్మీదేవిని పూజించి, ఆమెను మెప్పించి, దయాదాక్షిణ్యాలను పొంది ధనధాన్యాదులను పొందడం సులభసాధ్యం. ఆమెకు దాసులమై భక్తిప్రపత్తులతో శరణు వేడినట్లయితే తప్పకుండా సంపదలు మనదరి చేరతాయి.

ప్రాచీనపురాణోక్తాలైన పూజావిధానాలను యథాతథంగా అనుసరించి ఆచరించడం కష్టసాధ్యం. పురాణాలలో నిబంధించిన ఆచార వ్యవహారాలను, పూజాసామగ్రిని, స్థల నిర్దేశాన్ని పాటిస్తూ ఈ ఆధనిక యుగంలో పూజను సల్పడం అసాధ్యం. అందుకొరకే స్వల్పవ్యవధిలో స్వల్పవ్యయంతో, జరిగే పూజ మనకు కావాలి. అదే వైభవలక్ష్మీ పూజావిధానం.

# వైభవలక్ష్మీ పూజావిధానం

**వైభవలక్ష్మి**

లక్ష్మి అవతారాలు ఎనిమిది. ఈ అష్టలక్ష్మి అవతారాలలో వైభవలక్ష్మి అవతారం ప్రత్యేకత కల్గినది. ఈ మహాలక్ష్మి చతుర్భుజ రూపిణి. ఇరువైపుల ఎల్లవేళల గజేంద్ర ద్వయము మహాలక్ష్మికి అభిషేకం చేస్తూంటాయి. భక్తిశ్రద్ధల కియ్యది ప్రతీక. ఊర్ధ్వహస్తద్వయంలో రక్తవర్ణ మృదుల కమలాలు. అధోభాగంలో గల హస్తద్వయంలో ఒకటి అభయహస్తం. రెండవది ఐశ్వర్య ప్రదాయకం.వైభవాన్ని కలుగజేసే తల్లి కావుననే వైభవలక్ష్మి అని ఈమె ప్రఖ్యాతి గాంచింది. విభవమనగా ఐశ్వర్యం కదా.ఈ వైభవలక్ష్మీ వ్రతాన్నిభారతదేశంలో అనేకప్రాంతాలలో కొన్ని వందల సంవత్సరాలనుండి ఆచరిస్తూ ధన వస్తు వాహనాదులను సుఖసంతోషాలను పొందుతున్నారు.

ఈ వ్రతనియమాలలో మంత్ర తంత్రాలంటూ ఏమీ లేవు. భక్తిశ్రద్ధలే మంత్రతంత్రాలు. ఈ వ్రతం మూలంగా మీరు సాధించలేనిదంటూ ఏమీ ఉండదు.స్వర్ణ, రజత, తామ్రాది లోహాలలో దేనితోనైనా చేసిన ఒక పాత్రను శుభ్రపరచి, చుట్టూ పసుపు పూసి, నాలుగు వైపులా కుంకుమ బొట్టలుపెట్టి, అందులో నీళ్ళు పోసి నాలుగువైపులా తమలపాకులు ఉంచాలి. ఇదే కలశం. ఈ కలశంలో మీ చెంతనున్న బంగారు, వెండి, వజ్ర, వైడూర్యాదులను వేయాలి. ఆభరణాలేమీ లేకపోతే కలశంలో రెండు పసుపుకొమ్ములను వేసి అయినా పూజ చేయవచ్చు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకొని సర్వసంపదలను పొంది సుఖప్రదమైన జీవితాన్ని కొనసాగించవలసిందిగా మనవి.

**పూజ - కొన్ని ముఖ్య విశేషాలు:**

1. పూజను చేయడంలో ఆడా, మగా, చిన్నా పెద్దా భేదాలు లేవు. అందరూ చేయదగినది.
2. వివాహితలైన స్త్రీలకు సౌభాగ్యప్రదమైనది.
3. అవివాహితలైన స్త్రీలు వైభవలక్ష్మిని పూజిస్తే సద్గుణసంపన్నులు, ధనసంపన్నులు అయిన భర్తలను అతిత్వరలో పొందుతారు.
4. ఇంటియజమాని చేసినట్లైన ధన, కనక, వస్తువాహనాదులను పొంది సుఖప్రదమైన వైభవోపేతమైన జీవితాన్ని కొనసాగిస్తాడు.
5. ఇంటిల్లిపాదీ సామూహికంగా కలశముందు కూర్చొని వ్రతాన్ని ఆచరించవచ్చు. ఇందుమూలాన ఫలితం రెట్టింపౌతుంది.

6. ప్రతి శుక్రవారం సంధ్యాసమయంలో ఈ వ్రతాన్ని ఆచరించడం సర్వోత్తమం. ఈ సమయం కుదరక పోయినచో సమయానుకూలంగా చేసుకోవచ్చు.

7. వైభవలక్ష్మీపటాన్ని కలశానికి వెనుక భాగంలో ఉంచాలి.

8. లక్ష్మీస్తోత్రాన్ని మాత్రం ప్రతి దినం ప్రాతఃకాలంలో పఠించడం మంచిది.

9. ఈ వ్రతాన్ని ఆచరించే సమయంలో వైభవలక్ష్మి పై భక్తి, శ్రద్ధలు తప్ప మరి ఏ ఇతర ఆలోచనలూ ఉండకూడదు. ఆవిధంగా ఆలోచనలుండిన ఫలితం దక్కదు.

ముఖ్యసూచనఛ వైభవలక్ష్మీవ్రతాన్ని ప్రారంభించిన అనంతరం నాల్గవ లేక ఆరవ లేక ఎనిమిదవ శుక్రవారం సంధ్యాసమయంలో ఈ గ్రంథప్రతులను పూజించి ఎనిమిదిమంది ముత్తైదువలకు యథాశక్తి దక్షిణ, తాంబూలాలను, ఒక్కొక్కరికి ఎనిమిది గాజులు యిచ్చి వారి ఆశీర్వాదాలను పొందాలి. ఇందుమూలాన 64 (8 8) ముత్తైదువలను పూజించిన ఫలితం లభిస్తుంది.

ప్రతి శుక్రవారం సంధ్యా సమయంలో పఠించవలసిన శోకం:

యా రక్తాంబుజవాసినీ విలసినీ చండాంశుతేజస్వినీ
ఆరక్తా రుధిరాంబరా హరిసఖీ యా శ్రీ ర్మనోహ్లాదినీ
యా రత్నాకరమంథనాత్ ప్రఘటితా విష్ణోశ్చ యా గేహినీ
సా మాం పాతు మనోరమా భగవతీ లక్ష్మీశ్చ పద్మాలయా.

తా॥:రక్తవర్ణకమలపుష్పముశోభిల్లుతూఆసీనురాలైనవైభవలక్ష్మి,కోటిసూర్యకిరణకాంతులతో ప్రకాశిస్తూఎర్రనివర్ణముగలవస్త్రాలను ధరించిన శ్రీమన్నారాయణుని హృదయనివాసిని, సముద్రాన్ని మథించే సమయంలో ఉద్భవించి మహా విష్ణువుకు పత్ని అయినలక్ష్మీదేవి సదా నన్ను రక్షించుగాక.

**పూజావిధానం :**

శ్రీ గురుభ్యో నమః;హరిః ఓమ్.

శ్రీ వైభవలక్ష్మీ నమః. లక్ష్మీనారాయణాభ్యాం నమః. (అనిచెప్పవలెను.)

**ఆచమనం**

ఓం కేశవాయ నమః;ఓం నారాయణాయ నమః;ఓం మాధవాయ నమః.

(అని మూడు పర్యాయాలు ఉద్ధరిణితో కుడిచేతిలో నీళ్ళు పోసుకొని సేవించాలి.)

# వైభవలక్ష్మి పూజావిధానం

**నామస్మరణ :**

గోవిందాయ నమః త్రివిక్రమాయ నమః హృషీకేశాయ నమః
సంకర్షణాయ నమః అనిరుద్ధాయ నమః నారసింహాయ నమః
ఉపేంద్రాయ నమః విష్ణవే నమః వామనాయ నమః పద్మనాభాయ నమః
వాసుదేవాయ నమః పురుషోత్తమాయ నమః అచ్యుతాయ నమః
హరయే నమః మధుసూదనాయ నమః శ్రీధరాయ నమః దామోదరాయ నమః
ప్రద్యుమ్నాయ నమః అధోక్షజాయ నమః జనార్దనాయ నమః
శ్రీకృష్ణాయ నమః (ముకుళిత హస్తాలతో నమస్కరించాలి.)
శ్రీగురుభ్యో నమః శ్రీమన్మహాగణాధిపతయే నమః కులదేవతాయై నమః
ఇష్టదైవతాభ్యో నమః
అవిఘ్నమస్తు-శ్రీరస్తు-శుభమస్తు-శాంతిరస్తు.
(లక్ష్మీదేవిపటంమీదా, కలశంమీదా అక్షతలు వేసి గంట మ్రోగించాలి.)

ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే.
నమస్తేస్తు మహామాయే శ్రీపీఠే సురపూజితే,
శంక చక్ర గదా హస్తే మహాలక్ష్మీర్నమోస్తుతే.
(పూలు అక్షతలు వైభవలక్ష్మి పటంమీదా, కలశంమీదా వేయాలి.)

సంకల్పం

మమఉపాత్తసమస్తదురితక్షయద్వారాశ్రీపరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వరప్రీత్యర్థం-శుభే శోభన ముహూర్తే ఆద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేతవరాహకల్పే వైవ్వతమన్వంతరే కలియుగే ప్రథమ పాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోః దక్షిణదిగ్భాగే శ్రీ శైలస్య....దిగ్భాగే కృష్ణాకావేర్యోః లేదా కృష్ణా గోదావర్యోః మధ్యప్రదేశే శోభనగృహే సమస్తదేవతాబ్రాహ్మణహరహరసన్నిధౌ అస్మిన్ వర్తమానే వ్యాప హారికచాంద్రమానేన... నామసంవత్సరే..అయనే..ఋతౌ..మాసే..పక్షే..తిథౌ..వాసరేశుభనక్షత్రశుభయోగశుభకరణైవంగుణవిశేషణవిశిష్టాయాంశుభతిథౌమమఉపాత్తసమస్తదురితక్షయద్వారాశ్రీపరమేశ్వరముద్దిశ్య శ్రీపరమేశ్వరప్రీత్యర్థంశ్రీమతః....గోత్రస్య.....నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య మమ సుకుటుంబస్య క్షేమస్థైర్య,విజయా భయాయురారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం

# వైభవలక్ష్మీ పూజావిధానం

ధర్మార్థకామమోక్షచతుర్విధఫల పురుషార్థసిద్ధ్యర్థం ధనకనక వస్తువాహనసమృద్ధ్యర్థం సర్వాభీష్టసిద్ధ్యర్థం శ్రీ వైభవలక్ష్మీ ముద్దిశ్య శ్రీ వైభవలక్ష్మీప్రీత్యర్థం సంభవద్భిః ద్రవ్యైః సంభవద్భిరుపచారైఃసంభవతానియమేనసంభవతాప్రకారేణయావచ్ఛక్తిధ్యానావాహనాది షోడశోపచారపూజాం కరిష్యే.(అక్షతలను ఉద్ధరిణెడు నీళ్ళతో కలిపి ముందు పెట్టుకున్న పళ్ళెంలో వదలాలి.)

**గణపతి పూజ**

ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీమన్మహాగణపతిపూజాం కరిష్యే.

(ముకుళితహస్తాలతో విఘ్నేశ్వరునకు నమస్కరించాలి.)

వక్రతుండ మహాకాయ కోటిసూర్యసమప్రభ ।

నిర్విఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా;

(అని చెప్పి అక్షతలుంచవలెన.)

(ప్రతి ఉపచారమునకు ముందు'శ్రీమహాగణాధిపతయే నమః'అని చెప్పవలెను.)

శ్రీమహాగణాధిపతయే నమః ధ్యాయామి-ఆవాహయామి-నవరత్న ఖచితసింహాసనం సమర్పయామి; పాదయోః పాద్యం సమర్పయామి. హస్తయోః అర్ఘ్యం సమర్పయామి; ముఖే ఆచమనీయం సమర్పయామి; స్నపయామి; వస్త్రయుగ్మం సమర్పయామి; యజ్ఞోపవీతం సమర్పయామి; గంధం పరికల్పయామి; పుష్పాణి పూజయామి; ధూపమాఘ్రాపయామి; దీపం దర్శయామి; ధూపదీపానంతరం ఆచమనీయం సమర్పయామి; నైవేద్యం సమర్పయామి; తాంబూలం సమర్పయామి; నీరాజనం దర్శయామి ; ఆత్మప్రదక్షిణనమస్కారాన్ సమర్పయామి.

(అక్షతలు నీళ్ళు చేతిలో పోసికొని)

అనయా ధ్యానావాహనాదిషోడశోపచారపూజయా శ్రీమహా గణాధిపతి సుప్రీత సుప్రసన్నో వరదో భవతు(అని నీటిని పళ్ళెములో వదలవలెను)

శ్రీ మహాగణాధిపతిప్రసాదం శిరసా గృహ్ణామి.

(అని పూజ చేసిన అక్షతలు పుష్పములు తలపై ధరించవలెను.)

అథ వైభవలక్ష్మీపూజాం గత్వేన కలశారాధనం కరిష్యే।

# వైభవలక్ష్మీ పూజావిధానం

**కలశ పూజ**

కలశం గంధపుష్పాక్షతై రభ్యర్చ్య-కలశోపరి హస్తం నిధాయ.

కలశస్యముఖే విష్ణుః కంఠే రుద్ర స్సమాశ్రితః ।

మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణా స్మృతాః ॥

కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా ।

ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః ॥

అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః ॥

గంగే చ యమునేచైవ గోదావరి సరస్వతి ।

నర్మదే సింధు కావేరి జలేస్మి న్సన్నింధిం కురు ॥

కావేరీ తుంగభద్రా చ కృష్ణవేణీ చ గౌతమీ ।

భాగీరథీతి విఖ్యాతాః పంచ గంగాః ప్రకీర్తితాః ॥

ఆయాంతు శ్రీవైభవలక్ష్మీ పూజార్థం దురితక్షయకారాకాః॥

కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య- దేవం ఆత్మానం చ సంప్రోక్ష్య.

**ప్రాణప్రతిష్ఠా**

అసునీతే పునరస్మాసు చక్షుః

పునః ప్రాణ మిహా నో దేహి భోగం

జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరన్త

మనుమతే మృడయా న స్వస్తి.

అమృతం వై ప్రాణా అమృత మాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వయతే ॥

స్వామిన్ సర్వజగన్నాథ యావత్పూజావసానకం ।

తావ త్త్వం ప్రీతిభావేన బింబేస్మిన్ సన్నిధిం కురు ॥

ఆవాహితో భవ స్థాపితో భవ సుప్రసన్నో భవ వరదో భవ

అవకుంఠితో భవ స్థిరాసనం కురు ప్రసీద ప్రసీద ప్రసీద.

**ధ్యానమ్**

యా సా పద్మాసనస్థా విపులకటి తటీ పద్మపత్రాయతాక్షీ

గంభీరావర్తనాభిః స్తనభరనమితా శుభ్రవస్త్రోత్తరీయా ।

లక్ష్మీ ర్దివ్యై ర్గజేంద్రై ర్మణిగణఖచితా వాసితా హేమకుంభైః

నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే సర్వమాంగల్యయుక్తా ॥

# వైభవలక్ష్మీ పూజావిధానం

శ్రీవైభవలక్ష్మ్యై నమః ధ్యాయామి.

(పూలు అక్షతులు దేవిపటంమీదా, కలశంమీదా వేయాలి.)

**ఆవాహనం**

క్షీరోదసంభవే దేవి శ్రీహరి ప్రాణవల్లభే!

ఆవాహయామి భక్త్యాత్వాం కృపయాగచ్ఛ మే గృహాన్

వైభవలక్ష్మై నమః - ఆవాహయామి.

**ఆసనమ్**

సర్వమంగళమాంగల్యే శివే సర్వార్థసాధికే ।

శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తు తే.

శ్రీవైభవలక్ష్మ్యై నమః ఆసనం సమర్పయామి.

(అక్షతలూ,పూమాలనూ దేవికి వేయాలి.)

**గంధః**

గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం ।

ఈశ్వరీం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥

శ్రీవైభవలక్ష్మ్యై నమః గంధం ధారయామి.

(గంధం దేవిపైన చిలకరించి నీటితో ప్రోక్షించాలి.)

**పుష్పమ్**

పద్మపత్రస్థితే దేవి పద్మాక్షి పద్మసంభవే ।

త్వం మాం భజస్వ కల్యాణి యేన సౌఖ్యం లభౌ మ్యహమ్ ॥

శ్రీవైభవలక్ష్మ్యై నమః పుష్పం సమర్పయామి.

(పుష్పాలను దేవికి అర్పించాలి.)

**శ్రీలక్ష్మీ అష్టోత్తరశతనామ పూజా**

ఓం ప్రకృత్యై నమః ఓం వికృత్యై నమః

ఓం విద్యాయై నమః

ఓం సర్వభూతహితప్రదాయై నమః ఓం శ్రద్ధాయై నమః ఓం విభూత్యై నమః

ఓం సురభ్యై నమః ఓం పరమాత్మికాయై నమః ఓం వాచే నమః

ఓం పద్మాలయాయై నమః 10 ఓం పద్మాయై నమః ఓం శుచయే నమః

ఓం స్వాహాయై నమః ఓం స్వధాయై నమః ఓం సుధాయై నమః

ఓం ధన్యాయై నమః ఓం హిరణ్మయ్యై నమః ఓం లక్ష్మ్యై నమః

ఓం నిత్యపుష్టాయై నమః ఓం విభావర్యై నమః 20 ఓం ఆదిత్యై నమః

ఓం దిత్యై నమః ఓం దీప్తాయై నమః ఓం వసుధాయై నమః

ఓం వసుధారిణ్యై నమః ఓం కమలాయై నమః ఓం కాంతాయై నమః

ఓం కామ్యాయై నమః ఓం క్షీరోదసంభవాయై నమః ఓం అనుగ్రహప్రదాయై నమః

30 ఓం బుద్ధయే నమః ఓం అనఘాయై నమః ఓం హరివల్లభాయై నమః

ఓంఅశోకాయై నమః ఓం అమృతాయై నమః ఓం దివ్యాయై నమః

ఓం లోకశోకవినాశిన్యై నమః ఓం ధర్మనిలయాయై నమః ఓం కరుణాయై నమః

ఓం లోకమాత్రే నమః 40 ఓం పద్మప్రియాయై నమ ఓం పద్మహస్తాయై నమః

ఓం పద్మాక్ష్యై నమః ఓం పద్మసుందర్యై నమః ఓం పద్మోద్భవాయై నమః

ఓం పద్మముఖ్యై నమః ఓం పద్మనాభప్రియాయై నమః ఓం రమాయై నమః

ఓం పద్మమాలాధరాయైదేవ్యై నమ ఓం పద్మిన్యై నమః 50 ఓం పద్మగంధిన్యై నమః

ఓం పుణ్యగంధాయై నమః ఓం ప్రసాదాభిముఖ్యై నమః ఓం ప్రభాయై నమః

ఓం చంద్రవదనాయై నమః ఓం చంద్రాయై నమః ఓం చంద్రసహోదర్యై నమః

ఓం చతుర్భుజాయై నమః ఓం చంద్రరూపాయై నమః 60 ఓం ఇందిరాయై నమః

ఓం ఇందుశీతలాయై నమః ఓం ఆహ్లాదజనన్యై నమః ఓం పుష్ట్యై నమః

ఓం శివాయై నమః ఓం శివకర్యై నమః ఓం సత్యై నమః ఓం విమలాయై నమః

ఓం విశ్వజనన్యై నమః ఓం తుష్ట్యై నమః 70 ఓం దారిద్య్రనాశిన్యై నమః

ఓంప్రీత్యైనమఃఓంబిల్వనిలయాయైనమఃఓంశాంతాయైనమఃఓంశుక్లమాల్యాంబరాయైనమః

ఓం శ్రియై నమః ఓం భాస్కర్యై నమః ఓం పుష్కరిణ్యై నమః ఓం వరారోహాయై నమః

ఓం యశస్విన్యై నమః 80 ఓం వసుంధరాయై నమః ఓం ఉదారాంగాయై నమః

ఓం హరిణ్యై నమః ఓం హేమమాలిన్యై నమః ఓం ధనధాన్యకర్యై నమః

ఓం సిద్ధ్యై నమః ఓం సదాసౌమ్యాయై నమః ఓం శుభప్రదాయై నమః

ఓం నృపవేశ్మగతాయై నమః ఓం నందాయై నమః 90 ఓం వరలక్ష్మ్యై నమః

ఓం వసుప్రదాయై నమః ఓం శుభాయై నమః ఓం హిరణ్యప్రాకారాయై నమః

ఓం సముద్రతనయాయై నమః ఓం జయాయై నమః ఓం మంగళాయై దేవ్యై నమః

ఓం విష్ణువక్షఃస్థలస్థితాయై నమః ఓం విష్ణుపత్న్యై నమః ఓం ప్రసన్నాక్ష్యై నమః 100

# వైభవలక్ష్మీ పూజావిధానం

ఓం నారాయణసమాశ్రితాయై నమః ఓం దారిద్ర్యధ్వంసిన్యై దేవ్యై నమః
ఓం సర్వోపద్రవవారిణ్యై నమః ఓం నవదుర్గాయై నమః ఓం మహాకాళ్యై నమః
ఓంబ్రహ్మవిష్ణుశివాత్మికాయైనమఃఓంత్రికాలజ్ఞానసంపన్నాయైనమఃఓంభువనేశ్వర్యై నమః
ఇతి వైభవ లక్ష్మీ అష్టోత్తరశతనామపూజా సమర్పయామి.

**ధూపః**

వనస్పతిరసోద్భూతో గంధాఢ్యో గంధ ఉత్తమః ।
ఆఘ్రేయ స్సర్వదేవానాం ధూపోయం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీవైభవలక్ష్మ్యై నమః ధూప మాఘ్రాపయామి.
(సుగంధ ధూపాన్ని వేయాలి.)

**దీపః**

సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినా యోజితం మయా ।
గృహాణ మంగళం దీపం త్రైలోక్యతిమిరాపహమ్ ॥
శ్రీవైభవలక్ష్మ్యై నమః దీపం దర్శయామి.

**నైవేద్యమ్**

షడ్రసోపేతరుచిరం దధిమధ్వాజ్యసంయుతం ।
నానాభక్ష్యఫలోపేతం గృహాణ హరివల్లభే ॥
శ్రీవైభవలక్ష్మై నమః నైవేద్యం సమర్పయామి.
(చేసిన వంటకాలపైన ఉద్ధరిణితో కలశోదకాన్ని ప్రోక్షించి ఆహారపదార్థాలు దేవికి నివేదించాలి.)

**తాంబూలమ్**

పూగీఫలైశ్చ కర్పూరైః నాగవల్లీదళై ర్యుతం ।
కర్పూరచూర్ణసంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం ॥
శ్రీవైభవలక్ష్మ్యై నమః తాంబూలం సమర్పయామి.

**నీరాజనమ్**

నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం ।
తుభ్యం దాస్యా మ్యహం దేవి గృహ్యతాం విష్ణువల్లభే!
శ్రీవైభవలక్ష్మ్యై నమః నీరాజనం దర్శయామి.
(కర్పూరారతి చేయాలి.)

# వైభవలక్ష్మీ పూజావిధానం

**ఆరతి పాట**

ఆరతు లివిగో నమ్మ వైభవ లక్ష్మీ
మమ్మేలు మాతల్లి మంగళ రూపిణీ
పాల సంద్రములోన వెలసిన శ్రీలక్ష్మీ
మంజుల భాషిణి శ్రీమన్మహాలక్ష్మీ
విద్యాప్రదాయిని విలసితహృదయాని
దారిద్ర్యదూరిణి ధనప్రదాయిని
అజ్ఞానతిమిరయు నణచేటి ఆదిలక్ష్మీ
ఆరతు లివిగో అందుకొనవమ్మా!
ఆదిపరాశక్తి అఖిలాండేశ్వరీ
ఆగమరూపిణి అభయప్రదాయిని
దానవశిక్షణి మానవరక్షణి
స్త్రీ జనరక్షణి శ్రీమహాలక్ష్మీ!
మము బ్రోవు మమ్మ మహాలక్ష్మీ
సిరిసంపదల నొసగనమ్మ శ్రీలక్ష్మీ
భోగభాగ్యాల నీయనమ్మ భూలక్ష్మీ
మమతల పెంచమమ్మ మమ్మేలు మాలక్ష్మీ!

**మంత్ర పుష్పమ్**

లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూతసమస్తదేవవనితాం లోకైకదీపాంకురాం!
శ్రీమ న్మందకటాక్షలబ్ధవిభవబ్రహ్మేంద్రగంగాధరాం
త్వాం త్రైలోక్యకుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్.
శుద్ధలక్ష్మీ ర్మోక్షలక్ష్మీ ర్జయలక్ష్మీః సరస్వతీ ।
శ్రీలక్ష్మీ ర్వరలక్ష్మీశ్చ ప్రసన్నా మమ సర్వదా ॥
సర్వమంగళమాంగళ్యే శివే సర్వార్థసాధికే ।
శరణ్యే త్ర్యంబకే దేవి!నారాయణి నమోస్తు తే ॥
శ్రీవైభవలక్ష్మ్యై నమః మంత్రపుష్పం సమర్పయామి.
(అక్షతలనుదేవిపాదములవద్దఉంచవలెను.)

# వైభవలక్ష్మీ పూజావిధానం

(అవసరమైతే పునఃపూజ చేసికొనవచ్చును)

**పునఃపూజా**

సరసిజనయనే సరోజహస్తే నళినదళాంశుక గంధమాల్యసేవే
భగవతి హరివల్లభే మనోజ్ఞే త్రిభువన భూతికరి ప్రసీద మహ్యమ్.
కర్పూరనీరాజనం- ఆచమనం-పునఃపూజాం సమర్పయామి.
పూర్ణఫలప్రసాదం సమర్పయామి.
(కొబ్బరికాయను పగులగొట్టి దేవికి నైవేద్యం పెట్టవలెను.)

**ప్రదక్షిణ నమస్కారాః**

యాని కాని చ పాపాని జన్మాంతరకృతాని చ ।
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణపదే పదే ॥
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః ।
పాహి మాం కృపయా దేవి శరణాగతవత్సలే ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష మహేశ్వరి!
నమస్తే లోకజనని నమస్తే విష్ణువల్లభే!
పాహి మాం భక్తవరదే శ్రీవైభవలక్ష్మీర్నమోనమః.
శ్రీవైభవలక్ష్మ్యై నమః నమస్కారాన్ సమర్పయామి.
(అని చెప్పి సాష్టాంగదండప్రణామం కావించాలి)
పూజాసమర్పణమ్(అరచేతిలో జలం ఉంచుకొని)
యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతమ్ ॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం హరిప్రియే ।
యత్కృతం తు మయా దేవి పరిపూర్ణం తదస్తు తే ॥
(అని చెప్పి పళ్ళెంలో నీళ్లను వదలాలి.)
అనేన యథాశక్తిపూజనేన లక్ష్మీనారాయణప్రసాద
సిద్ధి రస్తు - శ్రీవైభవలక్ష్మీ ప్రసాద ప్రాప్తిరస్తు - తుష్టి రస్తు
శాంతి రస్తు-పుష్టి రస్తు-శ్రీ రస్తు-శుభ మస్తు.
-పూజావిధానం సంపూర్ణమ్-

# వైభవలక్ష్మీ పూజావిధానం

## వాయనదానం

దేవి దేహి పరం జ్ఞానం దేవి దేహి పరం సుఖం ।

ధనం దేహి యశో దేహి ప్రసీద హరివల్లభే. ॥

అని పఠిస్తూ ముత్తైదువలకు పసుపు కుంకుమ, దక్షిణాసమేతంగా పుస్తకం కూడా పళ్లెంలో పెట్టి దానం చేసిన సిరిసంపదలు చేకూరుతాయి.

## వైభవలక్ష్మీ వర్ణనః

ప్రకృతిమాత, జగన్మాత, ఆదిలక్ష్మీ, మహామాత, బ్రహ్మాది దేవతలచే పూజింపబడుచున్నది. వికసితపద్మాసనయై, తన పైరెండు హస్తములలో మనోహరమైన ఎర్రని తామరపుష్పాలను ధరించినది. అధోభాగమునగల రెండు హస్తములలో ఒక హస్తమున ధనము, మరో హస్తమున అభయముద్రా కలిగియున్నది. అట్టి వైభవలక్ష్మికి నమస్కరిస్తున్నాను.

సర్వలోకరక్షణీ, సర్వజ్ఞానప్రదాయినీ, సకలసంపద్ప్రదాయినీ, సద్బుద్ధి ప్రదాయినీ, మంత్రసిద్ధిప్రదాయినీ, యోగశక్తిప్రదాయినీ దయామయీ, విష్ణువక్షఃస్థల స్థాయినీ అయిన వైభవలక్ష్మికి నమస్కరిస్తున్నాను.

శ్రద్ధాభక్తులకు ప్రతీకగా రెండుగజేంద్రాలచే అభిషిక్త యగుచున్న వైభవలక్ష్మికి నమస్కరిస్తున్నాను.శ్రీ హరి హృదయనివాసినీ, క్షీరసముద్రరాజతనయా, శ్రీరంగధామేశ్వరీ,సహస్రకోటిద్యుల్లతాసమతేజస్వినీ,శ్వేతవస్త్రధారిణీ, శ్వేతపుష్పాలంకృత సద్గుణా అయిన భాగ్యలక్ష్మికి శతకోటివందనాలు అర్పిస్తున్నాను.

## వైభవలక్ష్మీ పూజాకథ

వైభవలక్ష్మి రమా, విద్యా, హరివల్లభా, లక్ష్మీ, క్షీరసముద్రరాజతనయా, సంపత్ప్రదాయినీ, శ్రీచక్రవాసినీ, యోగినీ, మహాప్రకృతిస్వరూపిణీ, జగద్రక్షణీ మున్నుగాగల నామములతో వర్ణింపబడినది. శ్రీసూక్తమున (శ్రీమన్మహా) వైభవలక్ష్మి హిరణ్యవర్ణ హరిణి, సువర్ణరజతస్రజా అని పేర్కొనబడినది.వేదత్రయమున అనగా ఋగ్వేద యజుర్వేద సామవేదాలలో లక్ష్మీదేవి స్తవనరూపమైన సూక్తాలు చెప్పబడ్డాయి.లక్ష్మీరహస్యాన్నిఅథర్వణవేదంవ్య క్తపరుస్తుండగా, అథర్వణరహస్యంలో ఫలసూచకమైన లక్ష్మీహృదయం ఉపదేశించబడినది. పద్మ, విష్ణు పురాణాదుల్లో, భాగవతంలో జగన్మాత మహత్మ్యాన్ని తెలియజేయడం జరిగింది.

# వైభవలక్ష్మీ పూజావిధానం

కృత, త్రేతా, ద్వాపర యుగాలలో దేవతలచేత, కశ్యపాత్రి, భృగులు, అగస్త్యుడు ఆదిగాగల మహామునులచేత వైభవలక్ష్మి సిరిసంపదలను అందజేస్తూనే యున్నది. ఆ కథ ఎట్టిదనిన-విష్ణుశర్మ అనే బ్రాహ్మణోత్తముడు వైభవలక్ష్మీపూజను చేయుచున్న తోడికోదండ్రను పరికించి ఈ విధంగా వక్కాణించడం మొదలుపెట్టాడు.

అతి ప్రాచీన కాలంలో దేవదానవులు మందరగిరిని కవ్వంగానూ, వాసుకి అనే సర్పాన్ని త్రాడుగానూ చేసుకొని సముద్రమథనమునకు పూనుకున్నారు. 'ఉమాసుతం శోకవినాశకారణం, నమామి విఘ్నేశ్వర పాదపంకజమ్'అన్న ఆర్యోక్తి ప్రకారం ముందుగా గణపతిని పూజించినటులైన సర్వవిఘ్నములు తొలగి, కార్యసాఫల్యం కలుగుతుందనే నమ్మకంతోదేవదానవులు ఇరువురూ వినాయకుని పూజించారు. వారి సముద్రమథనమున ప్రథమంగా లక్ష్మీదేవిక్షీరాబ్ధినుండి లభించినది. ఆ పిదప కామధేనువు, కల్పవృక్షము, అమృతము మున్నుగాగలఎన్నియో ఉద్భవించినవి.అట్లు ఉద్భవించిన (శ్రీమహా) వైభవలక్ష్మిని పూజించినవారికి ఇహమందు సర్వసౌఖ్యములు, పరమందు మోక్షము ప్రాప్తించును.

ఒకనాడు కరుణాకటాక్షప్రదాయినియైన లక్ష్మి వైకుంఠములో మహా విష్ణువుపై ఆగ్రహించి, భూలోకమునకు ఏతెంచినది. మహాలక్ష్మిని వీడి ఉండలేని మహావిష్ణువుకూడా భూలోకమునకు ఏతెంచినాడు. వారిరువురూ శ్రద్ధాభక్తిప్రపత్తులు కల్గిన మానవాళికి సిరిసంపదల నొసంగుటకొరకే అటుల అరుదెంచినారు. అహంభావము గలవారికి ఆ దంపతులు శృంగభంగము గావిస్తా రనుటలో సంశయములేదు.వైభవలక్ష్మియే అన్నింటికీ దిక్కని భావించి ఆమెను పూజించినచో లక్ష్మీసంబంధమగు సర్వబాధ్యతలనూ ఆమె స్వీకరించి నమ్ముకొనిన భక్తుల కోర్కెలను సర్వదా యీడేర్చును. భోగభాగ్యాలకోసం లక్ష్మీదేవిని ఆరాధించినవారికి ఆ తల్లి అశ్వ, గజాందోళికాది భోగభాగ్యంబుల నందించే వైభవలక్ష్మి యై విరాజిల్లును. సంతానము లేనివారు పూజించినచే సంతానలక్ష్మి యై తన కృపారసమును వెదజల్లి సంతానము నొసంగి రక్షించును. జయాభిలాషులు ఈ లక్ష్మిని పూజించినచే జయలక్ష్మి యై విజయము చేకూర్చును.విద్యాభిలాషులు పూజించిన విద్యాలక్ష్మి యై సర్వవిద్యలను ఒసంగును.ధనము లేక బాధపడువారు లక్ష్మిని పూజించినచో ధనలక్ష్మి యై తర్శనమిచ్చి కోరిన ధనము నిచ్చి రక్షించును.

# వైభవలక్ష్మి పూజావిధానం

ఆహారాదులు లేక బాధపడువారు పూజించినచే ధాన్యలక్ష్మి యై వారిని కృతార్థులను చేయును.ధైర్యసాహసాలు కోల్పోయినవారు పూజించినచే ధైర్యలక్ష్మి యై ధైర్యమునిచ్చి కాపాడును.సర్వసౌఖ్యముల నాశించి పూజించినచో ఆదిలక్ష్మి యై అందరినీ ఆదుకొనును.ఈ లక్ష్మి అవతారాల పూజను చేయునపుడు ముఖ్యంగా గమనించ దగిన విషయమొకటి కలదు. అదే భక్తి. ఈ భక్తి శ్రద్ధతో కూడిన దైనపుడు సర్వసాఫల్యము సమకూరును.

అష్టలక్ష్మీరూపమున విరాజిల్లుతున్న ఈ లక్ష్మీపూడావిధానకథను విని, పూజానైవేద్యాదుల నొసంగి, ప్రసాదము స్వీకరించినవారికి అభీష్టములన్నియు సిద్ధించును.ఆశాపాశలోలురుగాక, ధర్మార్ధకామమోక్షాదుల ఆవశ్యకతను గుర్తించి వర్తించువారికి మహాలక్ష్మికృపకు పాత్రులగుదురు. ఈవిధముగా ఆచరించినవారికి సర్వమూ చేకూరును.

అని విష్ణుశర్మ లక్ష్మీ పూజావిధానము నంతయు పూజగావించుచున్న తోడికోడండ్రకు సవిరముగా వినిపించెను. అటుపిమ్మట తద్విధముగా వారు పూజగావించి పరమేశ్వరి కృపకు పాత్రులై యిహమున సర్వైశ్వర్యములను పొంది, పరమున మోక్షము నొందిరి.దుర్మార్గులపట్ల ఆ దేవి మహాకాళి, సన్మార్గులపట్ల ఆ దేవి కరుణామయి. ఆమె పూర్ణశక్తిస్వరూపిణి. - (శ్రీమన్మహా) వైభవలక్ష్మి నిత్యపూజా విధానము సమాప్తము -

**లక్ష్మీస్తోత్రమ్**

శ్రీమన్మహాలక్ష్మ్యై నమః -

బ్రాహ్మీం చ వైష్ణవీ భద్రాం షడ్భుజాం చ చతుర్ముఖాం
త్రినేత్రాం చ త్రిశూలం చ పద్మచక్రగదాధరామ్.
ప్రథమే త్ర్యంబకాగౌరీ దితీయే వైష్ణవీ తథా
తృతీయే కమలా ప్రోక్తా, చతుర్థే లోకసుందరీ
పంచమే విష్ణుపత్నీచ, షష్ఠేచ వైష్ణవీ తథా.
సప్తమే చ వరారోహా అష్టమే వరదాయినీ.

**లక్ష్మీ అష్టకమ్**

నమస్తేస్తు మహామాయే శ్రీ పీఠే సురపూజితే,
శంఖచక్రగదాహస్తే మహాలక్ష్మీ ర్నమోస్తు తే.
నమస్తే గరుడారూఢే దేవాసుర భయంకరి!
సర్వపాపహరే దేవి మహాలక్ష్మీ ర్నమోస్తు తే.
సర్వజ్ఞే సర్వవరదే సర్వదుష్టభయంకరి!
సర్వభాగ్యప్రదేదేవి!మహాలక్ష్మీ ర్నమోస్తు తే.
సిద్ధిబుద్ధిప్రదేదేవి భుక్తిముక్తిప్రదాయిని,
మంత్రమూర్తే సదాదేవి మహాలక్ష్మీ ర్నమేస్తు తే.
ఆద్యంతరహితేదేవి ఆదిశక్తే మాహేశ్వరి,
యోగజ్ఞే యోగసంభూతే మహాలక్ష్మీ ర్నమేస్తు తే.
స్థూలసూక్ష్మే మహారౌద్రే మహాశక్తే మహోదరే,
మహాపాపహరే దేవి మహాలక్ష్మీ ర్నమోస్తు తే.
పద్మాసనస్థితే దేవి పరబ్రహ్మస్వరూపిణి,
పరమేశే జగన్మాత ర్మహాలక్ష్మీ ర్నమోస్తుతే,
శ్వేతాంబరధరే దేవి నానాలంకారభూషితే,
జగత్ స్థితే జగన్మాత ర్మహాలక్ష్మీ ర్నమోస్తు తే.
మహాలక్ష్మ్యష్టకం స్తోత్రం యః పఠే ద్భక్తిమా న్నరః,
సర్వసిద్ధి మవాప్నోతి రాజ్యం ప్రాప్నోతి సర్వదా.
ఏకకాలే పఠే న్నిత్యం మహాపాపవినాశనమ్,
ద్వికాలం యః పఠే న్నిత్యం మహాశత్రువినాశనం,
మహాలక్ష్మీర్ భవేన్నిత్యం సర్వదా వరదా శుభా.
ఇతిఇంద్రకృతశ్రీమహాలక్ష్మ్యష్టకస్తవః సంపూర్ణః.
దేవి దేహి ధనం దేహి దేవిదేహి యశో మయి,
కీర్తిం దేహి సుఖం దేహి ప్రసీద హరివల్లబే.
శ్రీలక్ష్మీనారాయణ ప్రసాదసిద్ధిరస్తు.
మనోభీష్టఫలసిద్ధిరస్తు.

## వైభవలక్ష్మీ పూజావిధానం

శ్రీ వైభవలక్ష్మీ ప్రసాదసిద్ధిరస్తు
భద్రం - శుభం - మంగళమ్
శ్రీ అష్టలక్ష్మీ స్తోత్రమ్
1. ఆదిలక్ష్మీ స్తోత్రమ్
సుమనసవందిత సుందరి మాధవి
చంద్రసహోదరి హేమమయే
మునిగణవందిత మోక్ష ప్రదాయిని
మంజులభాషిణి వేదనుతే।
పంకజవాసిని దేవసుపూజిత
సద్గుణవర్షిణి శాంతియుతే!
జయ జయ హేమధుసూదనకామిని
ఆదిలక్ష్మి సదా పాలయ మామ్॥
2. ధాన్యలక్ష్మీ స్తోత్రమ్
అయి కలికల్మషనాశని కామిని
వైదికరూపిణి వేదమయే!
క్షీరసముద్భవమంగళరూపిణి ।
మంత్రనివాసిని మంత్రనుతే ।
మంగళదాయిని అంబుజవాసిని
దేవగణాశ్రితపాదయుతే
జయ జయ హేమధుసూదనకామిని
ధాన్యలక్ష్మి సదా పాలయ మామ్ ॥
3. ధైర్యలక్ష్మీ స్తోత్రమ్
జయ వరవర్ణిని వైష్ణవి భార్గవి
మంత్రస్వరూపిణి మంత్రమయే!
సురగణపూజిత శీఘ్రఫలప్రద
జ్ఞానవికాసిని శాస్త్రమతే ।
భవభయహారిణి పాపవిమోచని ।
సాధుజనాశ్రితపాదయుతే

జయ జయ హేమధుసూదనకామిని
ధైర్యలక్ష్మి సదా పాలయ మామ్ ॥

**4. గజలక్ష్మీ స్తోత్రమ్**

జయ జయ దుర్గతినాశని కామిని సర్వఫలప్రదశాస్త్రమయే
రథగజతురగపదాతిసమావృత
పరిజనమండిత లోకనుతే ।
హరిహరబ్రహ్మసుపూజితసేవిత
తాపనివారణపాదయుతే
జయ జయ హేమధుసూదనకామిని
గజలక్ష్మీ రూపేణ పాలయ మామ్ ॥

**5. సంతానలక్ష్మీ స్తోత్రమ్**

అయి ఖగవాహిని మోహిని చక్రిణి
రాగవివర్ధిని జ్ఞానమయే
గుణగణవారిధి లోకహితైషిణి
స్వరసప్తభూషితగానమతే ।
సకలసురాసురదేవమునీశ్వర
మానవవందితపాదయుతే
జయ జయ హేమధుసూదనకామిని
సంతానలక్ష్మి సదా పాలయ మామ్ ॥

**6. విజయలక్ష్మీ స్తోత్రమ్**

జయ కమలాసని సద్గతిదాయిని
జ్ఞానవికాసిని గానమయే
అనుదినమర్చితకుంకుమధూసర
భూషితవాసితవాద్యనుతే ।
కనకధారాస్తుతివైభవవందిత
శంకరదేశికమాన్యపదే
జయ జయ హేమధుసూదనకామిని

విజయలక్ష్మీ సదా పాలయ మామ్ ॥

**7. విద్యాలక్ష్మీ స్తోత్రమ్**

ప్రీతసురేశ్వరి భారతి భార్గవి
శోకవినాశిని రత్నమయే
మణిమయభూషితకర్ణవిభూషణ
కాంతిసమావృతహాసముఖే ।
నవనిధిదాయిని కలిమలహారిణి
కామితఫల ప్రదహస్తయుతే
జయ జయ హేమధుసూదనకామిని
విద్యాలక్ష్మీ సదా పాలయ మామ్ ॥

**8. ధనలక్ష్మీ స్తోత్రమ్**

ధిమి ధిమి ధింధిమి ధింధిమి ధింధిమి
దుందుభినాదసుపూర్ణమయే
ఘుమఘుమ ఘుంఘుమ ఘుంఘుమ ఘుంఘుమ
శంఖనినాదసువాద్యనుతే ।
వేదపూరాణేతిహాససుపూజిత
వైదిక మార్గప్రదర్శయుతే
జయ జయ హేమధుసూదనకామిని
ధనలక్ష్మీరూపేణ పాలయ మామ్ ॥

--*--*--*--